క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన ఈఓగా నరేందర్



నరేందర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న శ్రీనివాస్

చేవెళ్ల: చేవెళ్లలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం నూతన ఈఓగా టి.నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం పాత ఈఓ శ్రీనివాస్ బాధ్యతలను నరేందర్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన దేవాలయ ఫౌండర్ ట్రస్టీ వామానాచర్యులు, పూజారులు శ్రీపాదు, శ్రీకాంత్, కన్న ఉన్నారు. అనంతరం నూతన ఈఓకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లా అనంతపద్మానాభ స్వామి దేవాలయం నుంచి వచ్చినట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

డిటెక్టివ్ ఎస్ఐ సత్యనారాయణ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

శంకర్‌పల్లి: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి డిటెక్టివ్ ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సాయినగర్ కాలనీలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో అనుమానితులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ తదితర సోషల్ మీడియాల్లో వస్తున్న లింక్‌లను క్లిక్ చేయకూడదని సూచించారు. అనుమానిత ఫోన్ నంబర్ నుంచి ఫోన్ చేస్తే ఓటీపీ, ఏటీఎం కార్డుల యొక్క పిన్ నంబర్లు చెప్పొద్దని వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గోపాల్ , సహదేవ్, శ్రీనివాస్, పర్వీన్ తదితరులు ఉన్నారు.

యూఎస్‌పీసీ ధర్నాను విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చేస్తున్న నాయకులు

షాద్‌నగర్ రూరల్: 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి(యూఎస్‌పీసీ) నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప కోరారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం ఆవరణలో ధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగ సమస్యలతో పాటు ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణను చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు వెంకటయ్య, నర్సింలుగౌడ్, శ్యామలదేవి, కృష్ణయ్య, శేఖర్‌గౌడ్, కృష్ణ, హన్మంతు, బాలయ్య పాల్గొన్నారు.

డీసీపీ వెంకటేశ్వర్‌రావును సస్పెండ్ చేయాలి

ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు పవన్‌చౌహాన్

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థి సంఘాల నాయకులపై అకారణంగా చేయి చేసుకున్న డీసీపీ వెంకటేశ్వర్‌రావును వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు పవన్ చౌహాన్ డిమాండ్ చేశారు. గురువారం విలేఖరుల సమావేశంలో పవన్‌చౌహాన్ మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాలు, మీడియాను విద్యా సంస్థల్లోకి రావద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను విద్యా సంస్థల్లోకి రావొద్దని చెప్పడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న విద్యార్థి సంఘం నాయకులను డీసీపీ వెంకటేశ్వర్‌రావు బూతులు తిడుతూ, పిడి గుద్దులు గుద్దుతూ సెక్రటేరియట్‌కు రావద్దంటూ విచక్షణా రహితంగా మాట్లాడటం సరి కాదని అన్నారు అకారణంగా, అన్యాయంగా విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేయడం సిగ్గు చేటని ఆరోపించారు. విద్యార్థి సంఘం నాయకులపై దాడికి పాల్పడిన డీసీపీ వెంకటేశ్వర్‌రావు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి ఆకాష్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివ, యాదగిరి, అంబేద్కర్ సంఘం నాయకులు జగన్, మహేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట

ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్: మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే



మొయినాబాద్ రూరల్: నూతన అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మొయినాబాద్: మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల మహిళా సమాఖ్య భవనంలో మహిళా సమాఖ్య 15వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య ఏడు గ్రామ సంఘాలకు రూ.19.50 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మండలంలో 1055 సంఘాలకు రూ.53.68 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, న్యూ ఎంటర్‌ప్రైజెస్ ఆక్టివిటీ ద్వారా 374 మంది లబ్ధిదారులకు గతే సంవత్సరం 1.06 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరుతోనే ఇస్తున్నామన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.3 లక్షలు మహిళల పేరుతోనే ఇస్తామన్నారు. మొయినాబాద్ మహిళా సమాఖ్య మంచి ప్రగతి సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం, వైస్ ఎంపీపీ మమత, ఎంపీడీఓ సంధ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు అశ్విని, కార్యదర్శి శ్రీనాకుమారి, సరళ, ఏపీఎం రవీందర్, బ్యాంకు మేనేజర్ జ్యోతి, సీసీలు నిర్మల, జంగయ్య, మల్లేష్, మంజుల, రజియా, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్

చేవెళ్ల: పేదలకు ఎల్లప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాలకు సంబంధించి పేదలకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.29,77,500 విలువ గల చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా పేదలకు సీఎం సహాయనిధి అందించినట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి నాయకులు రమణారెడ్డి, నాగార్జున్‌రెడ్డి, వెంకటేశ్, ఫయాజ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, మానిక్యరెడ్డి, నర్సింలు, యాదగిరి, విజయ్, గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

108 వాహనంతో ప్రాణాలకు భరోసా

మొయినాబాద్ రూరల్: ఆపద సమయంలో ప్రజలకు 108 అంబులెన్స్ ఎంతో ఉపయెగపడుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతన అంబులెన్స్ 108 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రమాదాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ప్రభుత్వం 108 వాహనం ఏర్పాటు చేసి వారి ప్రాణాలకు భరోసా కల్పించిందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఇలాంటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రంజేవంత్, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, రాష్ట్ర టీఆర్ఎస్ కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జేవంత్, వైస్ ఎంపీపీ మమత, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ మనోజ్‌కుమార్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రహూఫ్, నాయకులు అంజనేయులుగౌడ్, పరమేష్, నాగరాజు, బిలాల్, గోపికృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మొయినాబాద్: అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) మొయినాబాద్ మండల ఉపాధ్యక్షుడు క్యామ రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం అనంతరం ఏఐసీసీ కార్యదర్శి మన్సూర్ అలీఖాన్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు బీజేపీకి చెందిన మల్‌రెడ్డిగారి రాజిరెడ్డి, మరికొంత మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, బాలకృష్ణరెడ్డి, సురేష్, యూత్‌కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, నవీన్, గోవిందు నిరంజన్‌రెడ్డి ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన యువకులు

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంధ్యారాణి



మొయినాబాద్ రూరల్: వారోత్సవాల్లో మాట్లాడుతున్న కవిత

షాద్‌నగర్‌రూరల్: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంధ్యారాణి అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని బూరుగడ్డతండాలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంధ్యారాణి హాజరై తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. బిడ్డకు తల్లిపాలు అమృతంతో సామనమని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను పట్టించాలని సూచించారు. తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని అన్నారు. తల్లిపాలు బిడ్డను గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, ఉబ్బసం నుంచి రక్షిస్తాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, సుజాత, హేమలత, చంద్రకళ, నీలాబాయి, కవిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజుబాయి పాల్గొన్నారు.

తల్లిపాలతో ఆరోగ్యం

మొయినాబాద్ రూరల్: తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరం అని మండల అంగన్‌వాడీ టీచర్ల కార్యదర్శి కవిత అన్నారు. గురువారం మండలంలోని హిమాయత్‌నగర్‌లో తల్లిపాల వారోత్సవాన్ని అంగన్‌వాడీ రెండో సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు తాపించాలన్నారు. తల్లిపాలతో శిశువులు త్వరగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న సంతోషి, సునీత, అంగన్‌వాడీ ఆయా శివాణి పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తున్న సంధ్యారాణి

సంపూర్ణ ఆరోగ్యంతోనే మంచి ఉత్తీర్ణత



షాద్‌నగర్‌రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి



కొత్తూరు: మాత్రలు వేస్తున్న వైద్యుడు హరికిషన్

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న జాతీయ నులి పురుగుల నివారణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే 30శాతం రోగాలను నివారించవచ్చని తెలిపారు. మల, మూత్ర విసర్జన తరువాత, భోజనానికి ముందు చేతులను తప్పనిసరిగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. వారానికి ఒకసారి గోళ్లను కత్తిరించుకోవాలని, ప్రతిరోజు స్నానంచేసి ఉతికిన దుస్తులను ధరించాలన్నారు. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్స్‌తో కండ్ల కలక ఒకరి నుంచి మరొకరికి సోకుతుందని చెప్పారు. కండ్ల కలక సోకిన వారు కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బూర్గుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ రాఘవేందర్, ఎంపీహెచ్‌ఓ శ్రావణ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఏఎన్ఎం నవనీత పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కొత్తూరు: ఎదిగే వయస్సులో చిన్నారుల ఆరోగ్యానికి తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు హరికిషన్ కోరా రు. గురువారం ఆయన కొత్తూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భోజనానికి ముందు, మ ట్టిలో ఆడుకున్నప్పుడు, మలవిసర్జన తర్వాత విద్యార్థులు తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. లేని పక్షంలో నులిపురుగుల బా రిన పడే అవకాశం ఉందన్నారు. దీంతో పిల్లల్లో సరైన ఎదుగుదల ఉండదని.. మలబద్ధక సమస్య ఉ ం ం. తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. కా ర్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాసులు, రవికుమార్, చిట్టిబాబు, అనసూయ, సులోచన పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్



కేశంపేట: మాట్లాడుతున్న రూప్లానాయక్


కొందుర్గు: గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, గతంలో కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి చెందారని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన ఆదివాసీ సురక్షణ హస్తం కార్యక్రమాన్ని మండలంలోని అమోధ్యపూర్ తండాలో బుధవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్ పాల్గొని గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలను చేసి రాత్రి తండాలోనే బస చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వస్తే గిరిజనులతో పాటు సామాన్యులందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. మండలంలోని ఆగిరాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తాం

షాబాద్: కాంగ్రెస్ పార్టీని గెలిపించి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి మండలంలోని పోతుగల్ తండాలో తండా వాసులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి, అక్కడే బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం రూ.12 వందలకు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, నాయకులు ఆంజనేయులు, ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్ రవీందర్‌నాయక్, నాయకులు నర్సింహులు, సుభాష్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, శేఖర సత్యం, గౌరీశ్వర్, జంగయ్య, కృష్ణ, తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే ఆదివాసీల అభివృద్ధి

కేశంపేట: కాంగ్రెస్‌తోనే ఆదివాసీలు అభివృద్ధి చెందారని ఆ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రూప్లానాయక్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో గిరిజన ఆదివాసీ సంరక్షణ హస్తం దినోత్సవాన్ని మండలంలోని దేవునిగుడి తండాలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రూప్లానాయక్ తండాలోనే బుధవారం రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఆదివాసీల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎంపీ సోయం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరడం అతడి అవివేకానికి నిదర్శమని విమర్శించారు. కార్యక్రమంలో జగదీశ్వర్, రమేష్, గోపాల్, శ్రీను నాయక్, గోపాల్ నాయక్, సంజునాయక్, తుకారం , దశరథ నాయక్ పాల్గొన్నారు.



కొందుర్గు: కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో శంకర్

గ్రామకంఠం స్థలం రిజిస్ట్రేషన్‌ను ఆపేయండి

సబ్ రిజిస్ట్రార్‌ను కోరిన కాశింబౌలి పంచాయతీ కార్యదర్శి

మొయినాబాద్ రూరల్ : మండలంలోని నద్దీమ్‌నగర్ గ్రామకంఠ స్థలంపై కోర్టులో వివిధ రకాల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి సంబంధించిన ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని కోరుతూ కాశింబౌలి గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, ఉప సర్పంచ్ జయరాంరెడ్డి చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ విష్ణుగౌడ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. అందజేసిన వారిలో వార్డు సభ్యులు సురేఖ, మహేష్, స్వప్న తదితరులు ఉన్నారు.

12 వరకు దరఖాస్తుల స్వీకరణ

చేవెళ్ల: గృహలక్ష్మి పథకం దరఖాస్తులు ఈనెల 12వ తేదీ వరకు ఎంపీడీఓ కార్యాలయంలో తీసుకుంటారని ఎంపీపీ విజయలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఎంపీడీఓ హిమబిందుతో కలిసి కౌంటర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకం దరఖాస్తుల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తులను ఈనెల 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించటం జరుగుతుందని తెలిపారు. మొదటిరోజు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ హిమబిందు తెలిపారు.

చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

షాబాద్ : చేపల పెంపకంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని నాగర్‌కుంట సర్పంచ్ జయమ్మ అన్నారు. గురువారం గ్రామంలోని అఖిల్‌సాగర్ చెరువులో రైతులతో కలిసి ఆమె 50వేల చేప పిల్లలను వదిలారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులు, కుంటలు నిండుతున్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు చేపలు పెంచుకొని జీవించేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రమేష్‌గౌడ్, నర్సింహ్ములుగౌడ్, సాయిలుగౌడ్, మహేష్, రాములు, సదానందం, చంద్రపాల్, రవీందర్, జంగయ్య, హుస్సేన్, నర్సింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తుల వెల్లువ



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ



దరఖాస్తులు స్వీకరిస్తున్న సంధ్య

మండలాభివృద్ధి అధికారి సంధ్య

మొయినాబాద్ రూరల్ : గృహలక్ష్మికి దరఖాస్తు చేసుకోనే వారు గడువులోగా చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి తెలిపారు. గురువారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. సందర్భంగా ఒకేరోజు 208 దరఖాస్తులు వచ్చాయని, 12వ తేదీ 5గంటలలోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.

దరఖాస్తు చేసుకోవాలి

శంకర్‌పల్లి: 'గృహలక్ష్మి' అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్యగౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం మూడు లక్షలు రూపాయాలు మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులకు తప్పనిసరిగా సొంత స్థలం, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు కల్గి ఉండాలని సూచించారు. 254 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని చెప్పారు.

పేదలకు సహకరించాలి

షాబాద్: ప్రభుత్వం ఇల్లులేని లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం దరఖాస్తులు చేసుకునేలా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని జెడ్పీటీసీ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో సమావేశమై ఆయన మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే వారికి సహకరించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, శ్రీరామ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితేనే విజయావకాశాలు

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శి రఘునాథ్‌యాదవ్

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శి రఘునాథ్‌యాదవ్ అన్నారు. ఇటీవల వెలువడిన ఎస్ఐ ఫలితాలలో పట్టణానికి చెందిన చంద్రయ్యయాదవ్, దుర్గమ్మ దంపతుల కుమారుడు శరత్‌చంద్రయాదవ్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గురువారం రఘునాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో శరత్‌చంద్రయాదవ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు ఇష్టపడి చదివితే విజయ అవకాశాలు దక్కుతాయన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, భవిష్యత్‌లో తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ తాలుక అధ్యక్షుడు మల్లేష్, రవియాదవ్, వెంకటేష్‌యాదవ్, రాజ్యలక్ష్మియాదవ్, నారాయణయాదవ్, యాదయ్యయాదవ్, కృష్ణయ్యయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, పరందాములు యాదవ్, జగన్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, పాపయ్యయాదవ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో జేవీవీ నాయకుడి హఠాన్మరణం

షాద్‌నగర్‌రూరల్: గుండెపోటుతో జేవీవీ నాయకుడు హఠాన్మరణం చెందిన ఘటన గురువారం రాత్రి షాద్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. జనవిజ్ఞాన వేదిక డివిజన్ ప్రధాన కార్యదర్శి రజాక్ అనారోగ్యానికి గురై గురయ్యాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా మృతి చెందాడు. జేవీవీ నాయకుడు ఎండి.రజాక్ ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలపై, శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన అనేక కార్యక్రమాలను చేపట్టారు. చిన్నా రులకు విజ్ఞాన సదస్సులను నిర్వహించారు. జేవీవీ నాయకుడిగా ఎండి.రజాక్ పట్టణ వాసులందరికీ సుపరిచితులు. రజాక్ మరణంపట్ల విశ్రాంత ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.